ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

గ్రామీణాభివృద్ధి శాఖ

# సమాచార హక్కు చట్టం – 2005

## వివరణ పత్రం

ప్రచురణ :

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

విశాఖపట్నం

# విషయ సూచిక

File No.1

1. పౌర సమాచార అధికారుల పేర్లు, హోదాలు, ఇతర వివరాలు

2. వ్యవస్థాపన మరియు లక్ష్యాలు మరియు అధికార యంత్రాంగము వివరములు

3. శాఖలో అధికారులు – విధులు

4. పర్యవేక్షణ, జవాబు దారీ తనానికి సంబంధించిన మార్గాలతో పాటు, నిర్ణయ ప్రక్రియలో అనుసరించే విధానాలు మరియు విధాన నిర్ణయాల అమలుకు అనుసరిస్తున్న విధానాలు

5. కార్యనిర్వహణలో పాటించే సూత్రాలు

6. సంస్థ నియంత్రణలో ఉన్న లేదా కార్యనిర్వహణలో ఉన్న ఉద్యోగులు పాటించే నియమ నిబంధనలు, ఆదేశాలు – మాన్యువల్ – రికార్డులు

7. నియంత్రణలో పత్రాల రకాల సంబంధించిన ప్రకటన

8. విధానాల రూపకల్పన లేదా అమలు కోసం పద్దతి

9. విధానాల రూపకల్పనలో గాని సలహాలకు గాని కమిటి

File No.2

10, 11. అధికారులు మరియు ఉద్యోగుల సమాచారం / వేతనము

File No.3

12. ప్రణాళికలు, ప్రతిపాదిత వ్యయాలు, చెల్లింపులు

13, 14. సబ్సిడీ పథకాలు అమలు తీరు, కేటాయించిన నిధులు పథకాలు లబ్దిదారుల వివరాలు

15. మంజూరు చేసే రాయితీలు, అనుమతులు పొందుతున్న వారి వివరాలు అందుబాటులో ఉన్న లేక నియంత్రణలో ఉన్న సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో కుదించి ఉంటే వాటి వివరాలు

16. సమాచారం కొరకు నిర్ధారించబడిన రుసుము

# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

File No.1

## 1. పౌర సమాచార అధికారుల పేర్లు, హోదాలు, ఇతర వివరాలు

| | సహాయ ప్రజా సమాచార అధికారి | ప్రజా సమాచార అధికారి | అప్పిలెట్ అధికారి |
|---|---|---|---|
| విధులు : | అర్జీల స్వీకరణ మరియు తగు చర్య తీసుకొనుట | 1. సమాచారాన్ని ప్రచురించుట<br>2. సమాచారం కొరకు దరఖాస్తు చేసిన వారికి సమాచారం అందజేయు | ప్రజా సంబంధ అధికారి ఇచ్చిన సమాచారంలో సంతృప్తి చెందని పౌరుల నుండి అర్జీలను స్వీకరించి తగు చర్య తీసుకొనుట. |
| పేరు : | శ్రీ బి. రమేష్ | శ్రీమతి యం.వి.వి.యస్. ఉమాదేవి | డాక్టర్. కె.శ్రీకాంత్ ప్రభాకర్ |
| హోదా : | సహాయ ప్రోజెక్ట్ అధికారి (మోనిటరింగ్ మరియు మూల్యాంకనం) | అదనపు పథక సంచాలకులు | పథక సంచాలకులు |
| చిరునామా: | జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సంక్షేమ భవన్, ఎమ్.వి.పి. కోలని, సెక్టార్-6, విశాఖపట్నం. | | |
| ఫోన్ : | 2551083 | 2551083 | 2551083 |
| ఫ్యాక్స్ : | 2550512 | 2550512 | 2550512 |
| మొబైల్ : | 9866074014 | 9866074020 | 9177599980 |
| ఇ-మెయిల్: | drdavizag@gmail.com | drdavizag@gmail.com | drdavizag@gmail.com |

## 2. వ్యవస్థాపన మరియు లక్ష్యాలు మరియు అధికార యంత్రాంగము వివరములు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా ప్రధాన కార్యాలయం జిల్లా కేంద్రంమైన విశాఖపట్నంలో ఉన్నది. ఈ కార్యాలయము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పని చేయుచున్నది. జిల్లాలో వివిధ పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయుట దీని వ్యవస్థాపన ప్రధాన ఉద్దేశ్యం. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క కార్యనిర్వాహక అధ్యక్షులైన జిల్లా కలక్టరు వారి ఆధ్వర్యములో పథక సంచాలకులు వారు పథకాలను అమలు పరుచుదురు.

**లక్ష్యాలు :**

అ. పేదరిక స్థాయికి దిగువన నివసిస్తున్న కుటుంబాలను గుర్తించుట.

ఆ. పేదరిక సిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆర్ధిక మరియు ఆర్ధికేతర సహాయం అందించి వారిని దారిద్ర్య రేఖకు ఎగువ స్థాయి కుటుంబాలుగా తీర్చి దిద్దుట.

ఇ. కేంద్ర మరియు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ వారు ప్రవేశపెడుచున్న వివిధ పథకములు అమలు చేయుట దీని లక్ష్యం.

## 3. అధికారులు – విధులు

| | | |
|---|---|---|
| 1 | పథక సంచాలకులు | పథకాల అమలు, ప్రణాళిక రచన, పర్యవేక్షణ, పాలనా బాధ్యతలు |
| 2 | అదనపు పథక సంచాలకులు (డి.ఆర్.డి.ఏ. మరియు ఐ.కె.పి.) | పథకాల పర్యవేక్షణ, అమలు పాలనా బాధ్యతలలో పథక సంచాలకులకు సహకరించుట. |
| 3 | ప్రాంతీయ సమన్వయాధికారులు | ప్రాంతీయ స్థాయిలో 3 నుండి 5 మండలాలలో (ఒక యూనిట్) పథకాల పర్యవేక్షణ, అమలు, పాలనా బాధ్యతలలో పథక సంచాలకులకు సహకరించుట. |
| 4 | సహాయ ప్రాజెక్టు అధికారి (పర్యవేక్షణ మరియు మూల్యాంకనం) | కార్యక్రమం అమలును మదింపువేసి, గణాంక ఫలితాలు చూపుట. |
| 5 | గణకాధికారి | జమా ఖర్చులు నిర్వహణను చూసే బాధ్యతలు గల ఉద్యోగి. |
| 6 | జిల్లా పథక మేనేజరు (హెచ్.యన్.డి.) | ఆరోగ్యం, పౌష్టికాహారం మరియు వికలాంగ పథకాల అమలు. |
| 7 | జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (పరిపాలన) | సిబ్బంది పాలనా వ్యవహారాలు |
| 8 | జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఆర్థిక) | ప్రాజెక్ట్ ఆర్థిక వ్యవహారాలు |

## 4. పర్యవేక్షణ, జవాబు దారీ తనానికి సంబంధించిన మార్గాలతో పాటు, నిర్ణయ ప్రక్రియలో అనుసరించే విధానాలు మరియు విధాన నిర్ణయాల అమలుకు అనుసరిస్తున్న విధానాలు

గ్రామీణాభివృద్ధి కార్యక్రమములు అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్టమైన మార్గ దర్శక సూత్రాలు వివిధ పథకముల అమలుకు తయారు చేసి ఎప్పటికప్పుడు తెలియ చేయుచున్నారు. ఆ నియమ నిభందనలకు లోబడి పథకముల అమలుకు చర్యలు తీసుకోవటం జరుగును.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విధాన నిర్ణయాలను పాలక వర్గం తీసుకొంటుంది. వీటి అమలు బాధ్యతను కార్యనిర్వాహక అధ్యక్షులు మరియు పథక సంచాలకుల వారు పర్యవేక్షిస్తారు.

## 5. కార్యనిర్వహణలో పాటించే సూత్రాలు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పాలక వర్గం నిర్దేశాలకు లోబడి పనిచేస్తుంది. ఈ పాలక వర్గం ప్రభుత్వం నిర్దేశించిన సూత్రాల పరిదిలో విధాన నిర్ణయాలను చేస్తుంది. ఇది వార్షిక ప్రణాళికను ఆమోదిస్తుంది. ప్రణాళిక అమలును కూడా నియంత్రిస్తుంది మరియు సమీక్షిస్తుంది. గ్రామీణాభివృద్ధి సంస్థకు ఎప్పటికప్పుడు తగు సలహాలు, సూచనలు ఇస్తుంది. ఈ పాలక వర్గం మూడు నెలలకు ఒకసారి సమావేశమవుతుంది.

**అ. పాలకవర్గ నిర్మాణం (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం):**

అధ్యక్షులు : అధ్యక్షులు, జిల్లా పరిషత్, విశాఖపట్నం.

సభ్యులు :

1. జిల్లా పరిషత్ అధ్యక్షులు - అధ్యక్షులు
2. పార్లమెంటు సభ్యులు మరియు శాసన సభ్యులు
3. 1/5వ వంతు మండల పరిషత్ అధ్యక్షులు (అక్షర క్రమములో ఒక సంవత్సర కాలానికి ఒకరి తరువాత మరియొకరు మారుచుందురు).
4. జిల్లా కలెక్టరు - కార్య నిర్వాహక అధ్యక్షులు
5. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారి
6. స్థానిక గ్రామీణ బ్యాంకు చైర్మన్
7. జిల్లా లీడ్ బ్యాంకు అధికారి
8. జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు
9. జిల్లా స్థాయి నాబార్డు, ప్రతినిధి
10. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు
11. ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమీషన్, భారత ప్రభుత్వము ప్రతినిధి
12. షెడ్యూలు కులముల సేవా సహకార సంస్థ
13. వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ అధికారి
14. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ప్రోజెక్టు అధికారి
15. ప్రాజెక్టు అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ
16. ఉప సంచాలకులు, భూగర్భ నీటివనరుల శాఖ
17. డివిజనల్ అటవీ అధికారి (పి అండ్ ఇ)
18. సహాయ సంచాలకులు, ఉద్యానవన శాఖ
19. బలహీన వర్గాలకు చెందిన ఇద్దరు ప్రతినిధులు (వీరిలో ఒకరు ఎస్సీ లేదా ఎస్టీల నుండి)
20. గ్రామీణ మహిళల అభ్యున్నతికై పనిచేయుచున్న మహిళా ప్రతినిధి / స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి
21. మెంబరు కన్వీనర్‌గా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పథక సంచాలకులు.

**ఆ. పథకముల అమలు :**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క అన్ని కార్యనిర్వహక మరియు ఆర్థిక అధికారాలన్నింటిని కార్య నిర్వాహక అధ్యక్షులు మరియు పథక సంచాలకుల ద్వారా అమలు చేయబడును. వీరు డి.ఆర్.డి.ఏ.కు సంబంధించిన అన్ని అంశాలలో ఇటు ప్రభుత్వానికి అటు పాలక వర్గానికి పూర్తి బాధ్యత వహిస్తారు.

## 6. సంస్థ నియంత్రణలో ఉన్న లేదా కార్యనిర్వహణలో ఉన్న ఉద్యోగులు పాటించే నియమ నిబంధనలు, ఆదేశాలు - మాన్యువల్ - రికార్డులు

ప్రభుత్వ మార్గ దర్శక సూత్రాలననుసరించి, ఆయా పథకములను జిల్లా కల్టరు మరియు కార్యనిర్వహక అధ్యక్షులు వారి ఆదేశముల మేరకు అమలు పరచడము. ప్రభుత్వ నియమ నిబందనలన్నింటిని, అధుకారులు మరియు ఉద్యోగులందరకి వర్తింప చేయడము.

**7. నియంత్రణలో పత్రాల రకాల సంబంధించిన ప్రకటన**

జిల్లా గ్రామీణాభివృద్ధు సంస్థ అమలు పరచుచున్న పథకములన్ని ప్రభుత్వముచే ఎప్పటి కప్పుడు చేయుచున్న జారీ ఉత్తర్వులు మరియు మార్గదర్శక సూత్రములుననుసరించియే చేయడమగుచున్నది.

**8. విధానాల రూపకల్పన లేదా అమలు కోసం పద్ధతి**

విధానాల రూప కల్పన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ స్థాయిలో జరుగదు. విధి విధానాలను గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించును. సదరు కార్యక్రమములను ప్రణాళిక బద్దము జిల్లా యాజమాన్యము సూచనల మేరకు అమలు చేయడమగును.

**9. విధానాల రూపకల్పనలో గాని సలహాలకు గాని కమిటి**

అంశము 4 లో పేర్కొన్న పాలనా కమిటీ నిర్ణయాలకనుగుణంగా పథకముల అమలు పర్యవేక్షణ జరుగును.

File No.2

**10 మరియు 11. అధికారులు మరియు ఉద్యోగుల సమాచారం / వేతనము**

| క్రమ సంఖ్య | అధికారి పేరు | హోదా | గ్రాస్ సేలరీ రూ.లలో |
|---|---|---|---|
| | సర్వశ్రీ | | |
| 1 | డాక్టర్. కె.శ్రీకాంత్ ప్రభాకర్ | పథక సంచాలకులు | 48,592/- |
| 2 | శ్రీమతి యం.వి.వి.యస్. ఉమాదేవి | అదనపు పథక సంచాలకులు | 32,026/- |
| 3 | బి.రమేష్ | ఏ.పి.ఒ. (మోనిటరింగ్) | 40,028/- |
| 4 | టి.పి.ఆర్. ఆచార్యులు | గణక అధికారి | 32,467/- |
| 5 | యం.ఎ.హుస్సేన్ | సహాయ పథక అధికారి (పెన్షన్) | 37,060/- |
| 6 | కె.సక్కుభాయి | ఎ.పి.ఒ. (ఉమెన్) | 33,717/- |
| 7 | కె. కామయ్య | సహాయ పథక అధికారి (యం.యఫ్.ఐ.) | 43,135/- |
| 8 | జి. రాజారావు | ప్రాంతీయ సమన్వయ అధికారి | 38,129/- |
| 9 | యన్.యస్.ఆర్.మూర్తి | జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (పరిపాలన) | 52,793/- |
| 10 | ఆర్.పూర్ణిమా దేవి | జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (ఎస్.పి.) | 36,168/- |
| 11 | డి. రత్నాకర రావు | ప్రాజెక్టు మేనేజరు | 23,844/- |
| 12 | ఎన్. ఆదయ్య | జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (ఎడ్యుకేషన్) | 16,607/- |
| 13 | యం.రవి జోసఫ్ | లేండ్ మేనేజర్ | 18,499/- |
| 14 | కె.సావిత్రి | ప్రాజెక్టు మేనేజరు | 23,844/- |
| 15 | జి.డైజి | ప్రాజెక్టు మేనేజరు | 19,680/- |
| 16 | పి.వి.రమణ | ప్రాంతీయ సమన్వయ అధికారి | 16,530/- |
| 17 | వి.వి.పద్మావతి | ప్రాంతీయ సమన్వయ అధికారి | 18,943/- |
| 18 | యల్.రాజ్య లక్ష్మి | ప్రాంతీయ సమన్వయ అధికారి | 15,010/- |
| 19 | బి.బంగారమ్మ | ప్రాంతీయ సమన్వయ అధికారి | 15,010/- |
| 20 | బి.నీలేష్ | ప్రాజెక్టు మేనేజరు (అభయ హస్తం) | 22,762/- |
| 21 | వి.ధర్మారావు | జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (యన్.పి.యం) | 15,774/- |
| 22 | పి. పరమేష్ | ప్రాంతీయ సమన్వయ అధికారి | 14,160/- |
| 23 | వి.వి.విశాలాక్షి | జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (ప్రాడక్ట్స్) | 20,568/- |
| 24 | ఎల్. సన్యాసి రావు | పర్యవేక్షకులు | 25,418/- |
| 25 | శ్రీమతి ఆర్.యస్.యస్. రోజా | ఉప గణాంకాధికారి | 27,717/- |
| 26 | ఎమ్.ఎస్. శ్రీనివాసు | సీనియర్ సహాయకులు | 27,659/- |
| 27 | పి.యస్.యస్.శాస్త్రి | సీనియర్ సహాయకులు | 19,378/- |
| 28 | ఎస్.రామారావు | సీనియర్ సహాయకులు | 23,947/- |
| 29 | కె. గిరజా జ్యోతి | సీనియర్ సహాయకులు | 18,247/- |
| 30 | ఎ.బి.యు.భాస్కర్ | సీనియర్ సహాయకులు | 21,659/- |

| | | | |
|---|---|---|---|
| 31 | ఎస్. జగదీష్ | యు.డి.స్టెనో | 34,951/- |
| 32 | కె. సతీష్ | సీనియర్ సహాయకులు | 21,600/- |
| 33 | డి. సోమరాజు | సీనియర్ సహాయకులు | 19,943/- |
| 34 | కె.రమణబాబు | జూనియర్ సహాయకులు | 35,117/- |
| 35 | పి.రమణ | జూనియర్ సహాయకులు | 16,866/- |
| 36 | ఎస్.చిన్నారావు | జూనియర్ సహాయకులు | 16,866/- |
| 37 | జి.గోవిందు | ఆఫీసు సబార్డినేట్ | 22,875/- |
| 38 | యు.మహేశ్ కుమార్ | ఆఫీసు సబార్డినేట్ | 13,484/- |
| 39 | క్రిష్ణ చంద్ర పాటిల్ | ఆఫీసు సబార్డినేట్ | 16,432/- |
| 40 | పి.సన్నయ్యమ్మ | ఆఫీసు సబార్డినేట్ | 22,349/- |
| 41 | ఎమ్. లక్ష్మి | ఆఫీసు సబార్డినేట్ | 12,731/- |
| 42 | బి.వైదేహి | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,834/- |
| 43 | సి.హెచ్.అప్పులనరసమ్మ | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,417/- |
| 44 | జి.ఎస్తేర్ రాణి | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,943/- |
| 45 | జి.కనకమ్మ | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,943/- |
| 46 | కె.రమణ కుమారి | ఇ.ఒ.(డ్వాక్రా) | 21,429/- |
| 47 | కె.సాధన | ఇ.ఒ.(డ్వాక్రా) | 12,997/- |
| 48 | కె.ఉషా దేవి | ఇ.ఒ.(డ్వాక్రా) | 21,429/- |
| 49 | ఎమ్.లక్ష్మి కొండ | ఇ.ఒ.(డ్వాక్రా) | 19,891/- |
| 50 | పి.అరుణ కుమారి | ఇ.ఒ.(డ్వాక్రా) | 21,054/- |
| 51 | యన్.దేవ మంగ | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,943/- |
| 52 | సి.హెచ్. కళావతి | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,943/- |
| 53 | యస్.అప్పయ్యమ్మ | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,943/- |
| 54 | వి.ఆర్.కె.పాత్రో | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,943/- |
| 55 | పి.సుందరమ్మ | ఇ.ఒ.(డ్వాక్రా) | 19,891/- |
| 56 | ఎ.యం. రాజేశ్వరి | ఇ.ఒ.(డ్వాక్రా) | 20,943/- |

## ప్రాంతీయ సమన్వయ అధికారుల వివరములు

(ఏరియా కో-ఆర్డినేటర్స్)

| క్రమ సంఖ్య | పేరు మరియు ఫోన్ నెం. | కార్యాలయ చిరునామా | కేటాయించబడిన మండలములు |
|---|---|---|---|
| 1 | బి.బంగారమ్మ 9000019782 | భీమిలి | భీమిలి, ఆనందపురం, పద్మనాభం |
| 2 | పి.వి.రమణ 9908162221 | పెందుర్తి | పెందుర్తి, సబ్బవరం, పరవాడ, కె.కోటపాడు, దేవరాపల్లి |
| 3 | జి.రాజారావు 9866074016 | అనకాపల్లి | అనకాపల్లి, కశింకోట, మునగపాక, అచ్చుతాపురం, రాంబిల్లి |
| 4 | యల్.రాజ్యలక్ష్మి 9000019779 | చోడవరం | చోడవరం, చీడికాడ, రావికమతం, మాడుగుల, బుచ్చయ్యపేట |
| 5 | వి.వి.పద్మావతి 9000400766 | యలమంచిలి | యలమంచిలి, నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, కోటవురట్ల |
| 6 | ఎ.యం. రాజేశ్వరి 9177709054 | నర్సీపట్నం | నర్సీపట్నం, రోలుగుంట, గొలుగొండ, మాకవరపాలెం, నాతవరం |

File No.3

## 12. ప్రణాళికలు, ప్రతిపాదిత వ్యయాలు, చెల్లింపులు

**2010-11 వార్షిక ప్రణాళిక :**

**స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన :**

వార్షిక ప్రణాళిక 2010-11 సం. క్రింది విధముగా తయారు చేయడమైనది.

| | | (రూ. లక్షలలో) |
|---|---|---|
| అ. | ప్రారంభపు నిల్వ | రూ. 10.26 |
| ఆ. | కేంద్ర ప్రభుత్వ కేటాయింపు | రూ. 557.45 |
| ఇ. | రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపు | రూ. 182.23 |
| ఈ. | ఇతరములు | రూ. -- |
| | **మొత్తము** | **రూ. 749.94** |

| | |
|---|---|
| ఇప్పటివరకు అయిన ఖర్చు (శిక్షణ కొరకు) | రూ. 127.72 |
| సబ్సిడీ | రూ. 310.75 |
| ఇన్‌ఫ్రా | రూ. 24.34 |
| **మొత్తము** | **రూ. 462.81** |

**మండలవారీగా నిధులు కేటాయింపు :**

స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన పథకము క్రింద విడుదల కాబడిన నిధులు సామాజిక పెట్టుబడి నిధికి సంబంధించి నియమ నిబంధనల ప్రకారము మండల సమాఖ్యల, గ్రామ సంఘాల ద్వారా, స్వయం సహాయక సంఘాలకు విడుదల చేయబడును. ఇప్పటివరకు లభ్యమగు మొత్తము నందు సామాజిక పెట్టుబడి నిధి క్రింద కేటాయించిన మొత్తము మండల సమాఖ్యలకు వారము దినములలో విడుదల చేయబడును.

**బ్యాంకు లింకేజి :**

2010-11 సం.నకు (27/01/2011 వరకు) 10,871 స్వయం సహాయక సంఘములకు రూ. 198.52 కోట్లు బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయము కల్పించబడినది.

**పావలా వడ్డీ :**

2008-09 సంవత్సరములో బ్యాంకు లింకేజి కల్పించిన 20,499 స్వయం సహాయక సంఘాలకు రూ. 11.01 కోట్లు వడ్డీ రాయితీగా మొదటి అర్థ సంవత్సరమునకు చెల్లించబడినది. రెండవ అర్ధ సంవత్సరపు చెల్లింపు నిధులు 2010-11 సంవత్సరములో 16857 స్వయం సహాయక సంఘాలకు రూ. 8.00 కోట్లు విడుదల చేయడమైనది. 2009-10 సంవత్సరమునకు గాను 20,194 స్వయం సహాయక సంఘాలకు రూ. 13.85 కోట్లు రచ్చబండ కార్యక్రమము క్రింద విడుదల చేయడమైనది.

**ఫించనుల వివరములు :**

| | | |
|---|---|---|
| వృద్దాప్య పించనులు | : | 1,92,064 |
| వితంతు పించనులు | : | 93,559 |
| వికలాంగుల పించనులు | : | 41,267 |
| చేనేత పించనులు | : | 2,742 |
| కల్లు గీత కార్మికుల పించనులు | : | 1,610 |
| మొత్తం పించనులు | : | **3,31,242** |

**ఇందిరాక్రాంతి పథం :**

మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి వారిని మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా పయనింపచేయటం ఇందిరా క్రాంతి పథం లక్ష్యం. గ్రామంలో గల మహిళా స్వయం సహాయక సంఘాలు గ్రామ సమ్మైఖ్యలగా ఏర్పడతాయి. గ్రామ సమ్మైఖ్యలన్ని కలసి మండల సమ్మైఖ్యగా ఏర్పడతాయి. మండల సమ్మైఖ్యలన్ని కలసి జిల్లా సమ్మైఖ్యను ఏర్పాటు చేసుకుంటాయి.

వీటికి పాలనా మరియు ప్రణాళిక సహకారాన్ని, అమలు బాధ్యతలను చేపట్టుటకు మండలానికి ఇద్దరు లేక ముగ్గురు క్లష్టర్ కో-ఆర్డినేటర్లు ఉంటారు. వీరి పనిని సమన్వయ పరచుటకు ప్రతి మండలానికి ఒక మండల పర్యవేక్షణ మరియు సమవ్వయ అధికారి ఉంటారు. ఇందిరాక్రాంతి పథం ఆర్థిక పరమైన కార్యక్రమాల అమలుకు సామాజిక పెట్టుబడి నిధిని అందించటం జరుగుతుంది.

**మండల సమాఖ్యలు :**

ఇందిరాక్రాంతి ప్రథం అమలు జరుగుచున్న 17 మండలాలలో మండల సమాఖ్యలు ఏర్పాటు చేయడమైనది. తదుపరి ఈ పథకము అమలుగాని 11 మండలములలో కూడా మండల సమాఖ్యలు ఏర్పరచబడినవి. గిరిజన ప్రాంత 11 మండలములలో గిరిజన ప్రాంత ప్రాజెక్టు అమలు సంస్థ (టి.పి.ఎమ్.) వారి ద్వారా మండల సమాఖ్యలు ఏర్పాటు చేయడమైనది. ఈ సమాఖ్యలు మండలంలోని చిన్న సంఘాలు మరియు గ్రామైఖ్య సంఘాలను బలోపేతం చేయుటకు కావలసిన శిక్షణలు ఇస్తూ పేదల మహిళా సంఘాలను బలోపేతం చేయును. అలాగే వారికి కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చును. మండల సమాఖ్యలు మేక్సు చట్టం ద్వారా ఏర్పాటు చేసిన చట్ట బద్ద సంస్థలు.

## 13 మరియు 14. సబ్సిడీ పథకాలు అమలు తీరు, కేటాయించిన నిధులు పథకాలు లబ్దిదారుల వివరాలు

పేదలను ఆదుకొనుటకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వివిధ పథకాలను అమలు పరుస్తున్నది. ఈ క్రింది పథకాల ద్వారా సబ్సీడీని అందించు చున్నది.

అ. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన పథకము

ఆ. సామాజిక పెట్టుబడి నిధి

ఇ. పావలా వడ్డీ

ఈ. భూమి కొనుగోలు పథకము

ఉ. జాతీయ కుటుంబ సహాయ పథకము

ఊ. ఫించన్లు

ఋ. అభయ హస్తం పథకం

స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన పథకములో భాగంగా ఫేషన్ టెక్నాలజి ప్రత్యేక పథకము, ఏటికొప్పాక బొమ్మల తయారీ ప్రత్యేక పథకములు అమలు చేస్తున్నారు. అలాగే సామాజిక పెట్టుబడి నిధి ద్వారా వికలాంగుల సహాయ పథకములు మొదలగునవి అమలు జరుగుచున్నవి.

లబ్దిదారుల వివరాలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి పొందవచ్చును.

అ. **స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన పథకం :**

ఈ పథకం 1999 ఏప్రియల్ నెలలో ప్రారంభించ బడినది. ఈ కార్యక్రమము స్వయం ఉపాధి పథకాల అమలుకు కృషి చేస్తుంది. పేదలకు స్వయం సహాయక గ్రూపులుగా పరస్పరం శిక్షణ ఆర్థిక సహకారం, సాంకేతిక సహాయం, మౌళిక సదుపాయాల కల్పన, మార్కెటింగ్ వంటి అంశాలను అమలు చేస్తుంది. దీని అమలుకు కేంద్రం 75%, రాష్ట్రం 25% నిధులను వెచ్చిస్తాయి.

ఈ నిధులలో 70% సామాజిక పెట్టుబడి నిధుల రూపములోను మిగిలిన మొత్తము వ్యక్తిగత సబ్సిడీ, మౌళిక సదుపాయముల కల్పన మరియు శిక్షణ మరియు నైపుణ్యాల అభివృద్ధికి 10% చొప్పున ఖర్చు చేయబడును.

ఆ. **సామాజిక పెట్టుబడి నిధి :** దీని ద్వారా స్వయం సహాయక సంఘాలకు మండల సమఖ్యల ద్వారా వివిధ ఆదాయవృద్ధి పథకాల అమలు కోసం ఋణ సదుపాయం కల్పించబడుతుంది.

ఇ. **పావలా వడ్డీ :** స్వయం సహాయక గ్రూపులకు ప్రతి సం. 2 పర్యాయములు సెప్టెంబర్ మరియు మార్చి నెలలలో పావలా వడ్డీ ఋణములు మంజూరు చేయడమగును. 2008-09 సంవత్సరములో బ్యాంకు లింకేజి కల్పించిన 20,499 స్వయం సహాయక సంఘాలకు రూ. 11.01 కోట్లు వడ్డీ రాయితీగా మొదటి అర్ధ సంవత్సరమునకు చెల్లించబడినది. రెండవ అర్ధ సంవత్సరపు చెల్లింపు నిధులు 2010-11 సంవత్సరములో 16857 స్వయం సహాయక సంఘాలకు రూ. 8.00 కోట్లు విడుదల చేయడమైనది. 2009-10 సంవత్సరమునకు గాను 20,194 స్వయం సహాయక సంఘాలకు రూ. 13.85 కోట్లు రచ్చబండ కార్యక్రమము క్రింద విడుదల చేయడమైనది.

ఈ. **భూమి కొనుగోలు పథకం :** మహిళా స్వయం సహాయక సంఘాలలో గల భూమి లేని నిరుపేదలకు ఒక్కొక్కరికి ఒక ఎకరం భూమి కొనుటకు 75% సబ్సిడీగా అది రూ. 45,000/-లకు మించకుండా ఇవ్వబడుతుంది.

ఉ. **జాతీయ కుటుంబ సహాయ పథకం :** కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినట్లయినచో ఆ కుటుంబానికి ఏక మొత్తముగా రూ. 5,000/-లు అందజేయబడుతుంది. ఈ పథకం పేదరిక స్థాయికి దిగువన నివశిస్తున్న 18-64 సం.ల మధ్య వయస్సు కలిగి కుటుంబ పోషన భారాన్ని వహిస్తున్న పురుషుడు లేదా స్త్రీ మరణించినట్లైతే వారికి వర్తిస్తుంది.

ఊ. **పెన్షన్లు :**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా నాలుగు రకాల పెన్షన్లు పంపిణీ చేయుట జరుగుచున్నది.

**వృద్ధాప్య పెన్షన్లు :** 65 సం. దాటిన ఎటువంటి ఆధారము లేని నిరుపేదలకు నెలకు రూ.200/-లు చొప్పున చెల్లించుట జరుగును.

**వితంతు పెన్షన్లు :** 18 సం.ల పైబడి వయస్సు కలిగి, భర్త చనిపోయిన ఎటువంటి ఆధారము లేని నిరుపేద మహిళలకు నెలకు రూ. 200/-లు చొప్పున అంద జేయబడుతుంది.

**చేనేత పెన్షన్లు :** 50 ఏళ్ళు వయస్సు పైబడి ఎటువంటి ఆధారము లేని నిరుపేద చేనేత కార్మికులకు నెలకు రూ. 200/-లు చొప్పున అందజేస్తారు.

**వికలాంగ పెన్షన్లు :** 40 శాతం ఆ పైన వికలాంగత కలిగి ఏ ఆధారము లేని నిరుపేద వికలాంగులకు నెలకు రూ. 500/-లు చొప్పున ఈ పెన్షన్లను అందజేస్తారు.

పై అర్హతలు గలవారు నిర్దేశిత దరఖాస్తుతో ఒక ఫొటో మరియు ధృవ పత్రములు జోడించి గ్రామ పంచాయితీ కార్యదర్శి ద్వారా మండల అభివృద్ధి అధికారికి అందజేయాలి. అనంతరము గ్రామ సభలో చర్చించి ఆమోదిస్తారు. వీటిని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అందజేస్తుంది.

ఋ. **అభయ హస్తం – స్వయం సహాయక సంఘముల సహ భాగస్వామ్య ఫించను మరియు బీమా పథకం :**

**పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు :**

1. సభ్యురాలు సంపాదించే వయసులో రోజుకొక రూపాయి దాచుకుంటే దానికి జతగా ప్రభుత్వము కూడా మరొక రూపాయి చేర్చి, సభ్యులకు 60 ఏళ్ళు నిండగానే ప్రతినెలా స్థిరమైన ఆదాయము వచ్చే విధముగా సభ్యురాలు బ్రతికున్నన్ని రోజులు ఆర్దిక స్వేచ్ఛా మరియు మనో ధైర్యం కల్పించడం.
2. సభ్యురాలికి వృద్ధాప్యములో ఆసరాగా ఉండే ఫించన్ తో పాటుగా, సంపాదించే వయస్సులో అకాల మరణానికి లోనయితే బీమా కల్పించటము ద్వారా కుటుంబ సభ్యులకు సామాజిక భద్రత కల్పించడం.
3. సభ్యురాలు ఫించన్ ఖాతాలో జయ అయిన కార్పస్ (సభ్యురాలు కూడబెట్టిన వాటా ధనము, ప్రభుత్వ వాటా ధనము, వడ్డీ) కూడ సభ్యురాలి కుటుంబ సభ్యులకు అందించటము జరుగుతుంది.

**ప్రయోజనాలు :**

1. సభ్యురాలికి 60 సంవత్సరాలు నిండిన తరువాత ప్రతి నెలా ఫించన్ చెల్లించబడుతుంది.
2. సభ్యురాలు పథకములో చేరిన వయస్సును బట్టి మరియు జమ చేసిన వాటాధనమును బట్టి ప్రతి నెలా కనీసము రూ.500/- నుంచి రూ. 2200/-వరకు ఫించన్ పొందే అవకాశము ఉంటుంది.
3. 18 సం.లు నుండి 59 సంవత్సరముల వయస్సు కల సభ్యురాలు చనిపోయినట్లయితే: (ఫించన్ తీసుకోక ముందు) – సభ్యురాలు చెల్లించిన వాటా ధనము, ప్రభుత్వము జమ చేసిన వాటా ధనము మరియు దానిపైన వచ్చిన వడ్డీ కలిపి నామినీకి చెల్లించబడును.

**ప్రగతి :**

జిల్లాలోని 40,921 స్వయం సహాయక సంఘాల్లోని 4,64,963 సభ్యురాళ్ళలో దాదాపు 4,01,574 మందిని నమోదు చేయగా 2,01,340 మందిని పథకములో వాటాధనము చెల్లింపు ద్వారా చేర్చుకోవటం జరిగినది.

**15. మంజూరు చేసే రాయితీలు, అనుమతులు పొందుతున్న వారి వివరాలు అందుబాటులో ఉన్న లేక నియంత్రణలో ఉన్న సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో కుదించి ఉంటే వాటి వివరాలు**

1. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల వివరాలు
2. స్వయం సహాయక సంఘాల సమాచారము
3. సామాజిక పెట్టుబడి నిధి వివరాలు
4. పింఛన్ల వివరాలు (లబ్దిదారులు)
5. అక్కౌంట్లు ఆర్ధిక లావాదేవీలు

పై వివరాలన్నింటి సమాచారాన్ని ఎలక్ట్రానిక్ పరికరముల రూపంలో ఉంచుట జరిగినది.

**16. సమాచారం కొరకు నిర్ధారించబడిన రుసుము**

ఈ సంస్థకు సంబంధించి ప్రత్యేకమైన గ్రంథాలయము లేదు.

సమాచారం కోరువారు దరఖాస్తుతో పాటు రూ.10/-లు (పది రూపాయలు నగదు రూపంలో గాని, డి.డి.రూపంలో గాని చెల్లించాలి). లిఖిత సమాచారం కోరువారు ప్రతి పేజీ (ఒక్కంటికి) రెండు రూపాయలు చెల్లించవలెను. ఫ్లాపీలు / సి.డీల రూపంలో సమాచారం కోరువారు రూ. 15/-లు చెల్లించవలెను. బి.పి.ఎల్ కుటుంబాల (తెల్లకార్డు గలవారు) వారు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదు.

సం. కె.శ్రీకాంత్ ప్రభాకర్
పథక సంచాలకులు
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,
విశాఖపట్నం.